విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



సోమవారం 15, జనవరి 2024 4 పేజీలు

భోగి మంటల్లో చీకటి జీవోలను

తగలబెట్టిన సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

విశాలాంధ్ర - కావలి : జగన్మోహన్ రెడ్డి అరాచక, ఆటవిక పాలనలో వారు తీసుకొచ్చినటువంటి చీకటి జీవోల ప్రతులను సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో వైసీపీ ప్రభుత్వం విధ్వంసకర పరిపాలన కొనసాగిస్తూ, అన్ని వర్గాల ప్రజలను వీధుల్లోకి తీసుకువచ్చి ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. పరిపాలన కొనసాగిం చడం చేతకాని జగన్మోహన్ రెడ్డి చీకటి జీవోలు తీసుకొని వచ్చి ప్రతిపక్షాలను, ప్రజలను అడ్డుకొని వారి గొంతు నొక్కడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

తోడేరులో సంక్రాంతి సంతృప్తి- మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: తెలుగువారికి పెద్ద పండుగ అయిన సంక్రాంతి పర్వదినాన్ని స్వగ్రామంలో గ్రామస్తుల మధ్య జరుపుకోవడం మనసుకు చాలా సంతృప్తిగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం మంత్రి తన స్వగ్రామమైన పొదలకూరు మండలం తోడేరుగ్రామానికి విచ్చేశారు. పేదలకు ఉచితంగా గ్యాస్సిలిండర్లు,స్టౌవ్‌లను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన తోడేరు గ్రామ రుణాన్ని ఎప్పటికీ తీర్చుకోలేనని, ప్రజల అభిమానాన్ని ఎన్నటికీ మరువనని చెప్పారు. గ్రామానికి ఎప్పుడు వచ్చిన తాను చదువుకున్న రోజులు, పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తాయని చెప్పారు. తన తండ్రి హయాం నుంచి ప్రతి ఏటా సంక్రాంతి పండుగను స్వగ్రామంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఆ ఆనవాయితీని కొనసాగిస్తూ గ్రామస్తులు, కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి వేడుకలు జరుపుకుంటున్నట్లు చెప్పారు. తనను అక్కున చేర్చుకున్న తోడేరు గ్రామస్తుల మమకారం, తాను ఈ స్థాయికి రావడానికి వారు అందించిన ప్రోత్సాహం ఎప్పటికీ మర్చిపోలేనని, గ్రామస్తులకు ఎల్లవేళలా తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తూ, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి పునరుద్ఘాటించారు. భోగి పండుగ సందర్భంగా నిరుపేద మహిళలకు ఉచితంగా గ్యాస్ స్టవ్ లు, అందించడం చాలా సంతోషంగా ఉందని, ఇందుకు సహకరించిన హరి పుష్కర గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సునీత లక్ష్మి,రాం బాబును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. సర్వేపల్లి నియోజకవర్గం లో ఇప్పటివరకు సుమారు 5 వేలకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందించామని, తోడేలు గ్రామంలో 65 కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు అందించామన్నారు. సంతృప్తికర స్థాయిలో పేదల గడప వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, పేదలకు మంచి చేస్తున్న జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా విజయం సాధించాలనికోరుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామస్తులుపాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి ఇదే చిట్ట చివరి సంక్రాంతి :టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : చీడ పీడలను భోగి మంటల్లో వేసే తెలుగు ప్రజలు వాటికి వైసీపీ చీకటి జీవో లను,జాబ్ కేలండర్ హామీ పత్రాలను జత పరచండి.రాష్ట్రానికి మంచి రోజులు రావాలంటే సైకో పాలన పోవాలి. సైకిల్ పాలన రావాలి షేక్. అబ్దుల్ అజీజ్,కోటంరెడ్డి. శ్రీని వాసులురెడ్డి తెలుగు యువత నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకర్ల తిరుమల నాయుడు ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట ముందస్తు భోగి మంటలు వేశారు. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న సైకో పాలన పోవాలని నినదిస్తూ జాబ్ కేలండర్ హామీ పత్రాలను, చీకటి జీవో లను భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రవణయ్య, నగర అధ్యక్షులు మామి డాల.మధు, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రాజానాయుడు, అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్,తెలుగు మహిళ అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, వడ్లమూడి రమేష్, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు అమ్రుల్లా, నన్నేసాహెబ్,దర్శిహరికృష్ణ, నారా శ్రీనివాసులు,మాతంగి కృష్ణ, అంచురు.శ్రీనివాసులు, జలదంకి సుధాకర్ ఖజానా బ్రహ్మయ్య, తెదేపా, తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా టిడిపి నేతలు షేక్.అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ 4ఏళ్ల 8 నెలల వైసీపీ పాలన లో యువత భవిష్యత్తు అంధకారం లోకి వెళ్ళింది. ప్రతీ ఏడాది జాబ్ కేలండర్ విడుదల చేస్తానని, ఉద్యోగాలు ఇస్తామన్నారు. యువత ను జగన్మోహన్ రెడ్డి నమ్మించి మోసం చేశారు. 2లక్షల 43 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయకుండా వైసీపీ ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తోంది. ఉద్యమించిన యువత పై అక్రమ కేసులు బనాయిస్తోంది, అరెస్టుల కు తెగబడుతోంది. 5 ఏళ్లలో ఒక్క డీఎస్సీ లేదు, ఒక్క ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదు.రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు, పెట్టుబడులు ప్రభుత్వ అసమర్ధత తో వైసీపీ నేతల తీరు తో వెనక్కి వెళ్తున్నాయి.ఆడుదాం ఆంధ్ర పేరిట యువతను మభ్య పెట్టేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నాణ్యత లేని ఆట వస్తువుల తో క్రీడా ప్రాంగణాలు, కనీస వసతులు చూపకుండా ఆర్భాటపు ప్రచారాలకు, వివాదాస్పద వ్యాఖ్యలకు కేంద్రం గా మార్చుతోంది.రాష్ట్రంలో నియంత పాలన సాగుతోంది. ఇష్టారీతిన పోలీసు ఆంక్షల పర్వం సాగుతోంది. వైసీపీ ప్రభుత్వానికి లబ్ధి చేకూర్చే చీకటి జీవోలు ఇష్టారీతిన జారీ అవుతున్నాయి.జిల్లాలో దళితుల పై, సామాన్యుల పై వైసీపీ నేతలు దాడులు చేస్తున్నారు, పోలీసులు వేధిస్తున్నారు, ప్రశ్నించే గొంతుకలను వైసీపీ ప్రభుత్వం అణచి వేస్తోంది. రాష్ట్రాన్ని సైకో ముఖ్యమంత్రి పాలిస్తున్నారు. ప్రజా సమస్యలు పట్టని ఈ ముఖ్యమంత్రి ను గద్దె దించి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉంది.భోగి పండుగ సందర్భంగా తెలుగు ప్రజలు తమ ముంగిళ్ళలోవేసే మంటల్లో జాబ్ కేలండర్ హామీపత్రాలు,చీకటిజీవో కాపీలనుదగ్ధంచేసి సైకో పాలనకు చరమగీతంపాడాలని పిలుపు నిచ్చారు.

ఘనంగా భోగిపండుగ వేడుకలు : మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు 3, 48 డివిజన్లలో జరిగిన భోగి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి నారాయణ రాష్ట్ర ప్రజలందరికీ సాంప్రదా యాలకు ప్రతీక అయిన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రంగవల్లుల లోగిళ్లు, పచ్చని తోరణాల వాకిళ్లు, భోగ భాగ్యాల భోగితో ప్రారం భమయ్యె తెలుగువారి సంస్కృతి సంప్ర దాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలంతా ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని నారాయణ ఆకాంక్షించారు. సంక్రాంతి పర్వదినం సంద ర్భంగా మొదటి రోజు నిర్వహించే బోగి పండుగను ఆయన ప్రజల మధ్య సంతోషంగా జరుపు కొన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 3 వ డివిజన్ కిసాన్ నగర్‌లో, 48 వ డివిజన్ మహాలక్ష్మమ్మ గుడి వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించిన బోగి మంటల వేడుకల్లో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలిసి నారాయణ పాల్గొన్నారు. ప్రజలతో కలిసి ఉత్సాహంగా బోగిమం టలు వేశారు. యువత, పిల్లలు, పెద్దలతో కలిసి ఆనందోత్సవాలు పంచుకున్నారు. యువత కేరింతలు, పిల్లల చిరునవ్వుల నడుమ బోగిమంటల వేడుకల్లో టీడీపీ శ్రేణులతో కలిసి నారాయణ పాల్గొని అందరికీశు భాకాంక్షలు తెలియ జేశారు. వెచ్చని భోగిమంటలతో ప్రారంభమై, పెద్ద లను గుర్తు చేసుకుంటూ పెద్దపం డుగను జరుపుకొని, కమ్మని రుచుల కనుమతో ముగిసే సంక్రాంతి ప్రతీ ఇంటా నవక్రాంతిని నింపాలని అభిల షించారు. తెలుగు సంప్రదాయానికి ప్రతీక అయిన సంక్రాంతి సందర్భంగా భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలిపటాల సందళ్లు, పైరు పచ్చల కళకళలు, రైతు లోగిళ్ళలో ధాన్యపు రాశులు, పిండివంటల ఘుమఘుమలు, బంధు మిత్రుల సందడితో ప్రజ లందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. రైతన్నలు, ప్రజల జీవితాల్లో ఈ సంక్రాంతి మరింత మేలును చేకూర్చాలని, ఆ భగవంతుడు సరికొత్త వెలు గులు నింపాలని ఆకాం క్షించారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి పుష్క లంగా పంటలు పండి, పాడి పంటలతో సుభిక్షంగా అన్నదాతలు సంతోషంగా ఉండా లన్నారు. ప్రజలం దరూ తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనం దంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు జరుపు కోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమ సుపరిపాలన కోసం రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం విజయకేతనం వేగురవేయా లని అభి లాషించారు. ప్రజల్లో నిజమైన సంక్రాంతి పం డుగ రానున్న ఎన్నికల్లో టీడీపీ

2లో

నిరుద్యోగ సమస్య పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి..ప్రకటనలను దగ్ధం చేసిన ఏఐవైఎఫ్ నేతలు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : రాష్ట్ర వ్యాప్తంగా నిరు ద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని, ఏఐవైఎఫ్ నాయ కులు విమర్శించారు. అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఆది వారం గాంధీ బొమ్మ సెంటర్ లో ధర్నా నిర్వహించారు. అనంతరం డీఎస్సీ నోటి ఫికేషన్ విడుదలపై చేసిన, గత ప్రక టనల. పేపర్లను దగ్ధం చేశారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో సీఎం వైఫల్యం చెందారని నినాదాలుతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్.మున్నా మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేలా మెగా డీఎస్సీని సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని తెలిపారు. తీర అధికారంలోకి వచ్చి సుమారు ఐదేళ్లు గడుస్తున్నా ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీ విడుదల చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఒక్క ఉద్యోగం కుడా ఇవ్వ కపోగా డిగ్రీలు, పీజీ, డిప్లొమా చేసిన నిరుద్యోగులను లిక్కర్ మార్ట్, చికెన్ మార్ట్, మటన్ మార్ట్ లలో ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం నిరుద్యోగులను అవ మానిం చడమే అవుతుందనీ విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను విడుదల చేసేలా శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. జాబ్ క్యాలెండర్ పేపర్ల ప్రకటనలకే తప్ప ఆచరణలో అమలు చేయ డంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శిం చారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50,667 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎస్జిటిలతో అదనపు తరగతులు ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. దాంతో డీఎస్సీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగు తుం దన్నారు. జాతీయ విద్యా విధానం పేరుతో అనేక ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసి, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం లేదంటూ ప్రభు త్వం పెద్దలు మంత్రులు వెల్లడించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. నిరుద్యోగ యువత వేలాది రూపాయల ఖర్చు పెట్టుకుని కోచింగ్లు తీసుకున్నారని తెలిపారు. డీఎస్సీ నోటిఫికేషన్ కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తుందన్నారు. రాష్ట్ర వ్యాపితంగా అనేక ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేలా ప్రభుత్వం, తక్షణమే మెగా డీఎస్సీని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు షేక్.గౌస్ బాషా, డివిజన్‌శాఖ కార్యదర్శి సయ్యద్ సర్దార్, బాదుల్లా, సబ్ భాష, అల్తాఫ్ షానవాజ్, గౌస్ బాషా, అశోక్ వాసుదేవ రెడ్డి అహ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భోగిపండుగ వేడుకలు : మాజీ మంత్రి నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

విజయం సాధించినప్పుడే వస్తుందని, ఆ దిశగా పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు సహకరించాలని కోరారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే ప్రజాసంక్షేమ పథకాలన్నింటినీ తిరిగి కొనసాగిస్తామని, ప్రజారంజక పరిపాలన అందిస్తామని చెప్పారు. నెల్లూరులో ఆగిపోయిన అభివృద్ధి పనులన్నింటినీ రానున్న టీడీపీ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని ఘంటాపథంగా చెప్పారు. ఇందుకు ప్రజ లంతా టీడీపీకి మద్దతు పలకాలని ఆయన కోరారు. అనంతరం రాష్ట్ర, జిల్లా ప్రజలతో పాటు టీడీపీ శ్రేణు లకు మాజీ మంత్రి నారాయణ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు భోగి మంటల్లోఎందుకూ పనికి రానివైసీపీ ప్రభుత్వాన్ని వేసి కాల్చేసికొత్త ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని ప్రజలకి వారు పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలందరికి త్వరలోనే మంచి రోజులు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మలపూడిలో ముగ్గులపోటీలు

విశాలాంధ్ర:- మనుబోలు: మనుబోలు మండలంలోని కొమ్మలపూడి వైఎస్ఆర్సిపి పార్టీ సర్పంచ్ బందెల వేణుగోపాల్ఆధ్వర్యంలో కొమ్మలపూడి గ్రామం నందు మన ఊరు మన ఆట అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం మహిళలు ముగ్గుల పోటీ నిర్వహించి,ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రధానం చేయడమే గాక పోటీలో పాల్గొన్నవారందరికీ కన్సోలేషన్బహుమతులుఅందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూసాంప్రదాయాలను, సంస్కృతులను కాపాడడం అనేది వైసిపి పార్టీ ముఖ్యమైన ఒకటి.సంక్రాంతి పండుగంటేనే శతకోటి వేడుకలు వాటిని స్ఫురింప చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన ఊరు మన ఆటఅనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వెలుగు సిసి జయమ్మ సూచనలతో ఈ రోజు ముగ్గుల పోటీలు నిర్వహించిన మహిళలకు శుభాభినందనలు. సంక్రాంతి వేడుకలు జరుపుకుంటూ వైసిపి నాయకులనుప్రజా ప్రభుత్వాన్ని గెలిపించవలసిందిగాకోరుకుంటున్నాను.స్వచ్ఛందంగా ముగ్గుల పోటీకు కలిసి వచ్చిన మహిళలకు అలాగే చాలా చక్కగా దీన్ని నిర్వహించిన వీర మహిళలకు పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతులు, ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పవన్ ,మహిళలు తదితరులు పాల్గొని పాల్గొన్నారు.

ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రేపటినుంచి సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రేపటి నుంచి మూడు రోజులపాటు, వలేటివారిపాలెం మండలంలోని కాకుటూరు బస్టాండ్ వద్ద సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు పొడపాటి సుధాకర్ ఈరోజు తెలిపారు. 15వ తేదీ సోమవారం సంక్రాంతి పండుగ రోజున మధ్యాహ్నం మూడు గంటల నుంచి నియోజకవర్గ స్థాయిలో మెగా ముగ్గుల పోటీలు జరుగుతాయని తెలిపారు. 16వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటల నుంచి, 17వ తేదీ రాత్రి వరకు రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు కందుకూరు నియోజకవర్గం ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంక్రాంతి సంబరాలకు హాజరుకావాలని పొడపాటి సుధాకర్ కోరారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ యువత నిర్వహిస్తున్న కావలి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడానికి విచ్చేసిన కావ్య క్రిష్ణారెడ్డి ని స్థానిక యువత, క్రికెట్ కమిటీ సభ్యులు బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. సరదాగా కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మానసిక ఉల్లాసం కలగడానికి, శరీర దారుడ్యానికి, మనసును నియంత్రించుకోవడానికి క్రీడలు చాలా అవసరం అని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా స్నేహం చేయడానికి క్రీడలు తోడ్పడుతాయాని తెలిపారు.. క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని క్రిష్ణారెడ్డి తెలిపారు.

జగనన్న సంక్రాంతి కానుకలు ఇవ్వక పోవడం అన్యాయం

దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

18

విశాలాంధ్ర-బిట్రగుంట : జగనన్న ప్రభుత్వంపేద ˊహిందువులకు సంక్రాంతి కానుకలు ఇవ్వకపోవడం అన్యాయమని దళితసంఘర్షణ సమితి జిల్లాఅధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. ఆదివారం బోగోలులో అంబేద్కర్ విగ్రహంవద్ద ఈమేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ ప్రతిసంవత్సరం సంక్రాంతి, క్రిస్టమస్, రంజాన్ లాంటి పండుగలకు గతప్రభుత్వం కేజీ చింతపండు, కేజీనూనె, అరకేజీ నెయ్యి, కేజీకందిపప్పు, కేజీబెల్లం వంటి 1500 రూపాయిలు విలువ చేసే వస్తువులను చంద్రన్న కానుకలపేరిట ప్రతి సంవత్సరంపేద ప్రజలకు ఇచ్చేవారని తెలిపారు. జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పేదవాళ్ళు బడుగుబలహీనవర్గాలు, దళితులు, గిరిజనులు, ఇతరమైనార్టీ వర్గాల వారికి తెల్లరేషన్ కార్డుదారులకు పండుగ కానుకను ఎత్తివేశారన్నారు జగనన్నవచ్చినప్పటినుంచి పేదవారినిపండగపూట పస్తుపెట్టాడన్నారు గతంలో పేదవారు ఒకరి దగ్గర ఆశించకుండా తనఇంటిలో తనబిడ్డలతో పండుగ చేసుకొనే వారని తెలిపారు. జగనన్న పేదవారికళ్ళల్లో ఆనందం కన్నా పేద వారిని చీకటిలో నెట్టడమే ప్రధానంగా పనిచేస్తున్నారని తెలిపారు. గ్రావెల్, ఇసుక మాఫియా ద్వారా కోట్లరూపాయిలు సంపాదించిన ఒక్కక్క ఎమ్మెల్యే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పేదవానికి కానుకలు ఇవ్వవచ్చుఅన్నారు. తనపార్టీవారే సంపాదించుకునే విధంగా ప్రణాళి కలుపెట్టి పేదవారిని గాలికి వదిలివేసారని తెలిపారు. ఈధర్నాలో జ్యోతి రాఘవులు, నాటకరాణి వెంకటాద్రి, ఫిలిప్, దుగ్గిరాల తిరువళ్ళూరు ఇంకా అనేకమంది పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు.

మాతమ్మను దర్శించుకున్న కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 12వ వార్డు అరుంధతీయ పాలెంలోని మాతమ్మ ను కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. గుడిలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాతమ్మ ఆశీస్సులు పొందారు.

భోగి పండుగ నిర్వహించిన వీపీఆర్ దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాజ్యసభ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు భోగి పండుగ వైభవంగా నిర్వహించారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని తమ నివాసం లో సిబ్బందితో కలిసి భోగి మంటలు వేశారు. జిల్లా ప్రజలకు భోగి మంటలు భోగ భాగ్యాలను కలగజేయలని వారు ఆకాంక్షించారు.

కోడి పందాలు, పేకాట స్థావరంపై దాడులు

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి మండలంలోని చోడవరం గ్రామ పరిధిలో కోడిపందాల ఆడుతున్న ఐదుగురిని అదుపులో తీసుకుని వారి వద్ద ఉన్న మూడు వేల నగదు కోడిపుంజులను జలదంకి ఎస్ఐ ఆదిలక్ష్మి స్వాధీనం చేసుకున్నారు. సోమవరప్పాడు వద్ద పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురిని అదుపులో తీసుకున్నారు, వారి వద్ద నుంచి ఏడు వేల ఒక వంద నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆదిలక్ష్మి మాట్లాడుతు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు కు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

పందెం రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని వెంకట్రావుపల్లి ఆర్లపడియ గ్రామాల సమీపంలో జరుగుతున్న కోడిపందం స్థావరాల పై ఎస్ ఐ ఇంద్రసేనారెడ్డి తమ సిబ్బందితో కలిసి ఆదివారం దాడులు నిర్వహించి 11 మందిని కోడిపందం రాయులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 11వేల 410 రూపాయలను మూడు పందెం కోళ్లు ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మూగజీవాలను హింసించకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో సిబ్బంది ఏర్పాటు చేశామని చట్ట వ్యతిరేకంగా నిర్వహించే కోడిపందేస్తావురాలు సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇంకా రెండు రోజులు పాటు జరిగే పండుగలు ఎవరైనా కోడిపందాలు జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

జగన్ మోహన్ రెడ్డి తిరిగి 'ముఖ్యమంత్రి' పీఠం అధిష్టించాలని సుదర్శన యాగం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రియతమ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు తిరిగి 'ముఖ్యమంత్రి' పీఠం అధిష్టించాలని కోరుతూ 40 మంది వేదపండితులతో జనవరి 20 శనివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొడవలూరు మండలం, నార్త్ రాజుపాళెం గ్రామంలో "శ్రీ నారికేళ సహిత రసలింగేశ్వర (పాదరసం) మహా రుద్రాభిషేకం సుదర్శన యాగంలో పాల్గొనాల్సిందిగా రాజ్యసభ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి , కోవూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెల్లూరులోని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసానికి చేరుకున్న ప్రసన్న కుమార్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు.

విశాలాంధ్ర విలువలు గల పత్రిక -కోటపాటి

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : విశాలాంధ్ర పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను కందుకూరులోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోటపాటి జనార్దన్ రావు మరియు సిపిఐ రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కోటపాటి జనార్దన్ రావు మాట్లాడుతూ విశాలాంధ్ర ఎప్పుడు తమ విలువలను కాపాడుకుంటూ ప్రతి అక్షరం ప్రజల పక్షంలో నిలుస్తూ ప్రజలకు అత్యంత ప్రీతికరమైన పత్రికగా అందుబాటులో ఉండటం మా చిన్నతనం నుంచి చూస్తూనే ఉన్నాం విశాలాంధ్ర పత్రిక లో ముద్రించబడిన ఎన్నో సంపాదికీయాలు తనను ఆకర్షించాలని ఇలాంటి విలువలు కలిగిన పత్రికను మనం రక్షించుకోవాల్సిన అవసరం తో పాటు ప్రజలకు అందుబాటులో తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం రైతు సంఘం జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రికను నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం శుభ పరిణామం తెలిపారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి పి మాలకొండయ్య, సీపీఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి.సురేష్ ,పార్టీ సభ్యులు ఆదినారాయణ పొడపాటి సాంబయ్య, నాదెళ్ల శ్రీనివాసరావు, మర్రిపూడి మహేంద్ర ఉలవపాడు కందుకూరు వలేటివారిపాలెం పాత్రికేయులు పాల్గొన్నారు

జలదంకి జేమ్స్, ఐ కేర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-జలదంకి : జలదంకి జేమ్స్ ఐ కేర్ మిషన్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సాఫ్ట్వేర్లు, విద్యార్థులు పలువురు జలదంకి జేమ్స్ సభ్యులుగా ఉంటూ, సంక్రాంతి సందర్భంగా గత 15 సంవత్సరాలుగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో యువకులు రక్తాన్ని దానం చేస్తుంటారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా యువత ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఐ కేర్ మిషన్, జలదంకి రెడ్ క్రాస్ అధ్యక్షులు వద్దే శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పండుగ కోసం సొంత ఇళ్లకు వచ్చిన సాఫ్ట్వేర్లు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించడం వలన ఎన్ని సంవత్సరాలుగా చేయగలుగుతున్నామన్నారు. వారందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువత పులిగుంట మహేష్ రెడ్డి, వాకా హాజరత్ రెడ్డి, శ్రావణ్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర-ఆత్మకూరు : తెలుగు వారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆయన నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మన గ్రామీణ ప్రాంతాల్లో తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగను నిర్వహించుకుంటారని, బంధుమిత్రులతో కలసి ఆనందంగా పండుగ జరుపుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని, ఇదే సంక్షేమ ప్రభుత్వం కొనసాగి మళ్లీ ప్రజలకు మరింత జరగాలని, తెలుగు ప్రజలందరికి సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

పెంచలకోన క్షేత్రంలో గోదా దేవికి క్షేత్రోత్సవం

విశాలాంధ్ర- రాపూరు: పెంచలకోన క్షే త్రం,శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వార దేవస్థానంలో ఆదివారం పెంచలకొన పుణ్యక్షే త్రము నందు భోగి పండుగసం దర్భంగా ఉ 9 గం. లకు శ్రీ గోదా దేవి క్షేత్రోత్సవము , ఉ 11.00 గం. లకు శ్రీ గోదా కళ్యాణము వేద పండితుల మంత్రో చర ణాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. తేదీ.15 సోమవారం సం క్రాంతి పండుగ సందర్భంగా శ్రీ వార్ల మరియు ఆంజనేయ స్వామి సన్నిధిల యందు అభి షేకము నిర్వహించబడును, శ్రీ వాళ్లకు పట్టు వస్త్రాలు సమర్ప ణ, మూడు ఆలయముల నం దు ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించబడును,రా 7 గం లకు గోనుపల్లి నందు గ్రామో త్సవం, పెనుబర్తి గ్రామము నందు గల శ్రీవారి అనుబంధ ఆలయము శ్రీ చెన్నకేశవ స్వా మి వారి గ్రామోత్సవము మరి యు తేదీ 17 బుధవారం సా 5.30 ని లకు ఆదిలక్ష్మీ అమ్మ వారికి వనమహోత్సవము వేడుకలు కన్నుల పండుగగా అత్యంత వైభవంగా జరగదు కావున భక్తాగ్రసులల్లరు పెంచ లకోన క్షేత్రం విచ్చేసి శ్రీవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీ కరించవ లసిందిగా తెలియ జేస్తూన్నామని ఆలయ అసిస్టేంట్ కమీషనర్ మరియు కార్యని ర్వహణ అధికారి కోవూరుజనా ర్ధన్ రెడ్డి తెలియజేసారు.

గ్రామాల్లో అభివృద్ధి, సేవాకార్యక్రమాలపై దృష్టిపెట్టండి : ఇంటూరి

విశాలాంధ్ర కందుకూరు రూరల్ : కందుకూరు మండలంలోని మహాదేవపురం గ్రామ యువత ఆధ్వర్యంలో మీట్ విత్ ద లీడర్స్ కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. పట్టణంలోని జి ఎస్ ఆర్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామాల నుంచి బయటికి వెళ్లి వివిధ రంగాల్లో స్థిరపడిన వారంతా, గ్రామంలో అభివృద్ధి, సేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఏ రూపంలోనైనా సరే, సొంతూరి రుణం తీర్చుకునేలా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహాదేవపురం గ్రామం మొదటి నుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని, రాబోయే ఎన్నికల్లో కూడా యువత నడుం బిగించి పసుపు జెండా గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను పదిమందికి వివరించారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో మహాదేవపురం గ్రామ అభివృద్ధి, సంక్షేమం కోసం శాయిశక్తులా కృషి చేస్తానని ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇస్తూ, ఏ సమస్య ఉన్నా తనను నేరుగా కలవచ్చని సూచించారు. దివి శివరాం మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత గ్రామాల్లో నేడు ప్రతి ఇంట్లో సాఫ్ట్వేర్ ఇంజనీర్లు ఉండటానికి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముందుచూపే కారణం అని అన్నారు. ఎవరో ఒక ఛాన్స్ అని అడిగితే నమ్మి, బంగారం లాంటి చంద్రబాబు నాయుడు ని దూరం చేసుకుని, ప్రజలు ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి లాంటి దుర్మార్గపు నాయకుడిని ఇంతవరకు చూడలేదని, భవిష్యత్తులో కూడా చూడబోమని చెబుతూ గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ యువత తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో మార్పు కోసం యువత గట్టిగా పోరాడాలని సూచించారు. చంద్రబాబు నాయుడు అవసరం రాష్ట్రానికి ఎంతో ఉందన్న విషయాన్ని గుర్తించి, ఈ వంద రోజులు సైనికుల్లా పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయంలో పాలుపంచుకుందామని అన్నారు.

అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కృష్ణపట్నం పోర్ట్ పరిసర గ్రామా ప్రజలకు ముత్తుకూరులోని మధురానగర్ లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. గెలిచిన వారికి బహుమతులు ఎంపీపీ గండవరపు సుగుణ అందించడం జరిగింది. అదానీ ఫౌండేషన్ అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ షాహుల్ హమీద్, కోఆర్డినేటర్ కె. రమేష్ బాబు చేతుల మీదగా విజేతలకు బహుమానాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కె రమేష్ బాబు గారు అదాని ఫౌండేషన్ అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ షాహుల్ హమీద్ , ఆర్జీవ వారియర్స్ గీత ,గోవిందమ్మ నాగమణి ,వనజ, హేమ, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ క్యాలెండర్ను. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల, రహదారులు-భవన ములు, ప్రజారోగ్య, పంచాయతీ రాజ్ పురపాలక శాఖఉద్యోగుల రాష్ట్ర సంఘం, అమరావతి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇ.వి.ఎమ్ శరత్ బాబు ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శిఖరం నరహరి నాయకులు డి కమలాకర్ , కే. దయాశంకర్, సిహెచ్ మహేష్ కుమార్, కొట శ్రీనివాసు, బివి సురేష్, రాజశేఖర్ రావు, యం.బాలి రెడ్డి,నూకరాజు మాల్యాద్రి పాల్గొన్నారు.

వైభవంగా భోగి వేడుకలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : మూడు రజుల సంక్రాంతి వేడుకల్లో తొలి రోజు ఆదివారం భోగి పండగను ప్రజలు ఉత్సాహంగా జరుపు కున్నారు. యువత గ్రామాలు, పట్టణాల్లో పోటాపోటిగ ఇళ్ల ముంగిట్లో భోగి మంటలు వేశారు. యువతులు వేసిన రంగవల్లులతో ఇంటి ముంగిళ్లు కనువిందు చేశాయి. ప్రతి ఇంట్లో పండుగకు తయారు చేసిన పిండి వంటల ఘుమఘుమలు నోరూరించాయి. ప్రతి ఒక్కరూ ఉదయాన్నే తలంటి స్నానాలు ఆచరించి కొత్త దుస్తులు ధరించి తమ ఇష్టదైవాలకు పూజలు జరుపుకున్నారు. ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. యువకులు, చిన్నారులు భోగి పండుగను పురస్కరించుకుని తెల్లవారు జామునే తాటి ఆకులు, కట్టెలు, పాత సామాగ్రితో భోగి మంటలు వేశారు. పట్టణంలోని అన్నపూర్ణాసమేత విశ్వేశ్వర ఆలయం, శ్రీదేవి, భూదేవి సమేత అలఘునాధస్వామి ఆలయం, కాశీనాయన ఆశ్రమంలో భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దూర ప్రాంతాల్లో ఉండే కుటుంబసభ్యులు, బంధువుల రాకతో ఇళ్లల్లో సందడి నెలకొంది. ప్రత్యేక పిండి వంటలను ఈ సందర్భంగా తమ స్నేహితులకు అంద చేశారు. గ్రామాల్లోని ఆలయాల్లో పండుగ సందర్భంగా ప్రత్యేక పూజ లు నిర్వహించారు. చిన్నారులకు తల్లిదండ్రులు భోగి పండ్లు పోశారు.

కుమ్మర వీధిలో జిల్లాస్థాయి చెడుగుడు పోటీలు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మేజరు పంచాయతీ కుమ్మర వీధిలో 16 17 తేదీలలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని జిల్లా స్థాయి చెడుగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు కుమ్మర వీధి యూత్ ఆర్గనైజేషన్ కమిటీ అధ్యక్షుడు బోగిరి ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపాడు. పోటీలలో గెలుపొందిన జట్లకు వరుసగా 25000 20,000 15,000 10,000 ఐదు వేలు నగదు బహుమతులు తో పాటు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనపరిచినవారికి ప్రత్యేక బహుమతులు అందించనున్నారు. వీటితోపాటు గ్రామంలోని మహిళలు పెద్దలు పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతు లు అందిస్తారని వారు తెలిపారు.

పత్రికారంగంలో విశాలాంధ్ర నిబద్ధతగల పత్రిక- పసుపులేటి

విశాలాంధ్ర-బిట్రగుంట: తెలుగు దినపత్రికలలో విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రిక ఒక నిబద్ధత గల పత్రిక అని అందుకనే సుదీర్ఘ కాలంగా పత్రికరంగంలో నిలతొక్కుకొని మనుగడ సాగిస్తోందని ప్రముఖ పారిశ్రామికవేత్త త్రిపుర కన్స్ట్రక్షన్ అధినేత పసుపులేటి సుధాకర్ అన్నాడు. ఆదివారం తన నివాసంలో తన సోదరుడు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు పసుపులేటి వెంకటేశ్వర్లు తో కలిసి విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించాడు తన ప్రాంత ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతో కోట్లాది రూపాయలు సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతున్నానని తాను చేసే సేవకు అధికారం కూడా ఉంటే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నాడు. అందుకు పత్రికలుకూడా సహకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాడు. పై కార్యక్రమంలోచారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ప్రత్యుష్ సూర్య గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ రూ.30వేలు దాతృత్వం

విశాలాంధ్ర-ఆత్మకూరు:నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆత్మకూరు ప్రాంతంలో ఇటీవల మృతి చెందిన ముగ్గురు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10వేల వంతున రూ.30వేలు దాతృత్వం చేశారు. రావులకొల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివసించే సత్తెనపల్లి పెంచలయ్య, మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు పరిధిలోని పేరారెడ్డిపల్లి బీసీ కాలనీలో ఇటీవల మృతి చెందిన కోటకొండ రత్నమ్మ, ఐదో వార్డు పరిధిలోని జేఆర్ పేట వాసులు ప్రస్తుతం టిట్కో గృహ సముదాయంలో ఉండే డయాలసిస్ బాధితుడు కాలికోట రవి ఇటీవల మృతి చెందారు. మీ కుటుంబ సభ్యులను పరామర్శించిన నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు ఆత్మకూరు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రాంపల్లి ప్రసాద్ రెడ్డి, అశోక్ రెడ్డి, మోహన్ రెడ్డి, మెప్మా ఆర్ పి పద్మావతి, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొండ బిట్రగుంట వీధులు దుర్గంధభరితం

విశాలాంధ్ర -బిట్రగుంట: బోగోలు మండలంలో సుప్రసిద్ధ పుణ్య క్షేత్రానికి నిలవైన కొండ బిట్ర గుంటలోని వీధుల్లో మురుగునీరు ప్రవహించి దుర్గంధం కొడుతున్నాయి. బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారు ఊరేగే ప్రధాన వీధిలోగుండా మురుగునీరు ప్రవహించి దోమలు కాపురం చేస్తున్నా పాలకులు గానీ ప్రభుత్వ అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోవడం లేదు. గత బ్రహ్మోత్సవాలలో ఇదే రోడ్డుపై వెళ్తూ శ్రీవారి రథం గతి తప్పి తిరగబడింది. చెప్పే నాధుడు లేక సమీపంలోని గృహాల వారు కూడా మురుగునీరు రోడ్లపైకి వదలడంతో రోడ్డుపై సంచరించే పాదచారులు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇకనైనా పాలకులు అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎంపీ బీదను కలిసిన ఎన్‌టిఎఫ్ సభ్యులు

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆదివారం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. అల్లూరు మండలం ఇసకపల్లిలోని బీద స్వగృహంలో ఎన్ టి ఎస్ జిల్లా అధ్యక్షుడు పులి చెంచయ్య ఆధ్వర్యంలో మస్తాన్ రావును కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ దాసరి పోలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దయాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎంపీ మస్తాన్రావుకు వివరించి వినతిపత్రం అందజేశారు.

ప్రజల చేతిలో ఆయుధం విశాలాంధ్ర - ఇంటూరి

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్ను కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గుంటూరు నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తూ ప్రజల మన్ననలను పొందుతూ అత్యంత జనాదరణ కలిగిన విలువలు కలిగిన పత్రిక విశాలాంధ్ర అని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమం ఆయన వెంట ఉన్న మాజీ శాసనసభ్యులు దీవి శివరాం మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక ఎంతో చరిత్ర కలిగిన పత్రిక అని అలాంటి పత్రిక ప్రజలకు అందుబాటులో ఉండటం శుభ పరిణామం కొనియాడారు అదే కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా భూ వ్యతిరేక చట్టాల ప్రతులను భోగి మంటల్లో దగ్ధం

విశాలాంధ్ర -మర్రిపాడు : మర్రిపాడు గ్రామం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాలు, భూ వ్యతిరేక చట్టాల జీవోలను జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మూలివెంగయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి ఆదివారం భోగి మంటలో వేసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల సిపిఎం కార్యదర్శి సయ్యద్ రహమతుల్లా,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

హోరా హోరీగా క్రికెట్ పోటీలు ప్రారంభం.. పొంగూరు నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వెంకటేశ్వరపురంలో నారాయణస్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన పొంగూరు.హోరా హోరీగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు,టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ,నగర అధ్యక్షుడు మామిడాల మధు నెల్లూరు నగరం వెంకటేశ్వరపురంలోని ఈద్గా మైదానంలోనారాయణస్ సంక్రాంతి ట్రోఫీ - క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు విచ్చేశారు. ముందుగా... క్లస్టర్ ఇన్‌చార్జి జహీర్ ఆధ్వర్యంలో... నారాయణకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మైదానంలో కోటంరెడ్డి బౌలింగ్ వేస్తే... నారాయణ బ్యాటింగ్ ఆడి... సిక్స్‌లు కొట్టారు. దీంతో మైదానం మొత్తం ఈలలు..కేరింతలతో క్రీడాకారులు, అభిమానులు రచ్చ రచ్చ చేశారు. ఇరువురు కొద్ది సేపు క్రికెట్ ఆడి క్రీడా కారుల్ని ఎంతోఉత్సాహ పరిచి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల్ని పేరు పేరున పలకరిస్తూ బాగా ఆడాలని మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం పొంగూరు నారాయణమీడియాతోమాట్లాడుతూ.క్లస్టర్ ఇన్‌చార్జి జహీర్‌గత మూడు సంవత్సరాలుగా సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. హిందూ, ముస్లింలు అన్న తేడా లేకుండా... అందరూ కలిసి మెలసి ఉండాలన్న సదుద్దేశంతో పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మొత్తం ఈ టోర్నమెంట్‌లో 36 టీంలు పాల్గొంటున్నాయని తెలిపారు. యువత చెడు వ్యసనాల వైపు పోకుండాగేమ్స్ ఆడడం వల్లమానసిక, శారీరక ధృఢత్వానికి ఎంతో దోహద పడుతాయన్నారు. క్రీడాకారులు మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి...రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు వెళ్లేందుకు ఎంతో తోడ్పాటు నిస్తాయన్న ఉద్దేశంతో గత మూడేళ్లుగా క్రమం తప్పకుండా టోర్నమెంట్ నిర్వహిస్తుండడం ప్రశంసనీయమన్నారు. ఈ టోర్నమెంట్ ఇలానే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. 2014 -2019 టీడీపీ ప్రభుత్వంలో చంద్రబానాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో క్రీడా పోటీలను ఎంతో ప్రోత్సహించారని గుర్తు చేశారు. అప్పట్లో అచ్చెంనాయుడు మంత్రిగా ఉన్నారని... ప్రతీ జిల్లాలో స్టేడియం నిర్మించుకునేందుకు రూ. 5 కోట్లు చొప్పున మంజూరు చేయించడం జరిగిందన్నారు. అమెరికా, జపాన్, చైనా దేశాల్లో గేమ్స్ కి ప్రత్యేకంగా స్కూళ్లు ఉండేవన్నారు. వాళ్లు ఆర్థికంగా ఎదగడమే ఇందుకు కారణమన్నారు. మన దేశం ఆర్థికంగా ఎదిగినా...రాష్ట్రం మాత్రం వెనుకబడిపోయిందని విమర్శించారు. 2024లో ఖచ్చితంగా టీడీపీ అధికారంలోకి వస్తుందనిస్పోర్ట్స్, గేమ్స్

పై ప్రత్యేకంగా ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని క్రీడాకారులకి ఈ సందర్భంగా నారాయణ హామీ ఇచ్చారు. అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్‌ను ఇంత అద్భుతంగా నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. మాజీ మంత్రి, కాబోయే డిప్యూటీ సీఎం పొంగూరు నారాయణ ఈ టోర్నమెంట్ రావడం ఎంతో అందాన్ని ఇచ్చిందని కోటంరెడ్డి పొగడ్తలతో ముంచెత్తారు. అభివృద్ధికి మారు పేరు నారాయణ అని అన్నారు. ఆయన డిప్యూటీ సీఎం అయిన వెంటనే... ఈ మైదానాన్ని ఇంకా డెవలప్ చేస్తారని చెప్పారు. 2024లో ఓ రౌడీ మీద...అభివృద్ధి ప్రధాత 50వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందడం తధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్‌పై మరో సారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ నగరాధ్యక్షుడు మామిడాల మధు మాట్లాడుతూగత మూడేళ్లుగా ఈ టోర్నమెంట్ దిగ్విజయంగా జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్ కుల మతాలకు అతీతంగా క్రీడాకారులు పాల్గొనడం సంతోషకరమన్నారు. క్రీడాకారులు బాగా రాణించాలన్నారు.జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.క్లస్టర్ ఇన్‌చార్జి జహీర్ మాట్లాడుతూఈ టోర్నమెంట్‌లో మొత్తం 36 టీఎంలు పాల్గొంటున్నాయన్నారు. 21వతేదీ చివరి రోజు.ఆ రోజు ఫైనల్ మ్యాచ్ జరుగుతుందన్నారు. యువత చెడు మార్గం వైపు పోకూడదన్న ఉద్దేశంతోనేగత మూడేళ్లుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్లు పీ శ్రీనివాస్, వై చంద్రమౌళి, షేక్ అబ్బాస్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

మాదాల ఆశయాలను కొనసాగిస్తాం అనుచరుల తీర్మానం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దివంగత మాజీ మంత్రి మాదాల జానకిరామ్ ఆశయాలను కొనసాగిస్తామని మాదాల అనుచరులు పేర్కొన్నారు. మాదా ల అభిమానుల అధర్యం లో మండలకేంద్రంలో ని వరికుంటపాడు లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు తోలుతా మాదాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ముగ్గుల పోటీ విజేతలైన మహిళలకు బహుమతులు పంపిణ్ణిశారు అనంతరం మాదాల అభిమానులు మాట్లాడు తూ ఎన్నికల తర్వాత ఉదయగిరి వరికుంటపాడు మండల్లాల్లో మాదాల విగ్రహాలు పెట్టి ఆ విష్కరీస్ తమని చెప్పారు ఈ కార్యక్రమంలో మాదా ల రామచంద్ర కలిగిరి మాజీ ఎం పి పి మద్దసాని వెంకటేశ్వరరావు కొండాపురం మాజీ జడ్ పి టీ సి దా మా మహేష్ తల్లపనేని మధుసూదనరావు కే వి రత్నం, గంగినేని రంగారావు, బొబ్బురి వెంగలరావు మాదాల తిమ్మయ్య, కొండపనాయుడు, శ్రీనివాసులునాయుడు, నాగేంద్ర గొడుగులూరి మాలకొండరాయుడు, పాల్గొన్నారు

పేదలకు అండ ఎర్రజెండా, లెనిన్ నగర్‌లో జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణంలోని లెనిన్ నగర్ శాఖలో జెండా ఆవిష్కరణ శాఖ జాయింట్ సెక్రెటరీ కోటేశ్వరరావు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు పేదల బడుగు బలహీన వర్గాల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించింది. ఇళ్ల స్థలాలు సాగు భూమికోసం పోరుబాట నిర్వహించి వేలేకరాల పేదలకు పంచిపెట్టిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకి దక్కుతుందని ఆయన అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వాలు ఎన్నికల టైం లో పేద ప్రజలకు ఉచిత పథకాలు ఇచ్చి ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను విస్మరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు కే మురళి, బాల బ్రహ్మాచారి, ఆలూరి చంద్రశేఖర్, ఎల్ రావమ్మ, జయమ్మ, లీలమ్మ, డీ జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

డిప్యూటీ కమిషనర్ చెన్నుడు పిలుపు

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ :"వికసిత భారత సంకల్పం యాత్ర" కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు అధికారులకు సూచించారు. స్థానిక నెల్లూరు నగరము లోని 9 వ వార్డు పుల్లమ్మ సత్రం, నవాబ్ పేట, హెచ్.పి. పెట్రోల్ స్టేషన్ సమీపములో, స్థానిక 26 వ వార్డు వేదాయపాలెం మోర్ సూపర్ మార్కెట్ వద్ద కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచార వాహనం, శిబిరాల ద్వారా అవగాహనా క్యాంపులను ఆదివారం నిర్వహించారు. క్యాంపులలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, అవగాహన, అర్హులైన వారికి రిజిస్ట్రేషన్, ఆధార్ అప్డేట్, పి.ఎమ్ స్వనిధి పథకం, ముద్ర లోన్, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ వ్యక్తిగత అనుభవాలను క్యాంపుల ద్వారా పంచుకున్నారని వెల్లడించారు. స్వాగత కమిటీ, ఉత్సవ కమిటీ, కల్చరల్ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా బృందాల ఆధ్వర్యంలో ఈనెల

25 వ తేదీ వరకు నగర పాలక సంస్థ పరిధిలో 8 ప్రాంతాల్లో శిబిరాలను ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై పరిపూర్ణమైన అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వికాసిత్ భారత్ సంకల్ప యాత్రా కన్వీనర్ రాధ కృష్ణ గౌడ్,నాగ సాయి సూరి,రవి శంకర్, సాయి కృష్ణ, వెంకట సుధీర్, రాజేశ్వరి, శ్రీనివాసుల రెడ్డి, ఆదినారాయణ,విష్ణువర్ధన్ రెడ్డి, జయశ్రీ, సుభాషిణి, నగరపాలకసంస్థ సెక్రటరీ హేమవతి, బ్యాంకుల ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.